క్లుప్తంగా

జగన్ మరోసారి సీఎం కావాలని..



పాదయాత్ర చేస్తున్న గుండం నాగేశ్వరరెడ్డి

పాణ్యం: వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మరోసారి ముఖ్యమంత్రి కావాలని కాంక్షిస్తూ వైఎస్సార్ సీపీ నంద్యాల జిల్లా యువజన విభాగం అధ్యక్షుడు గుండం నాగేశ్వరరెడ్డి ఆధ్వర్యంలో పార్టీ నాయకులు పాదయాత్ర చేశారు. ఆదివారం నందివర్గం నుంచి కొత్తూరులోని శ్రీవల్లీ సుబ్రమణ్యేశ్వరస్వామి ఆలయం వరకు పాదయాత్రగా వెళ్లి స్వామివారికి పూజలు చేశారు. పేదలకు సంక్షేమ పథకాలు అందాలన్నా.. రాష్ట్రం మరింత అభివృద్ధి సాధించాలన్నా మరోసారి వైఎస్ జగన్ సీఎం కావాలన్నారు.

మోడల్ స్కూల్ ప్రవేశ పరీక్షకు 129 మంది హాజరు

సి.బెళగల్: స్థానిక మోడల్ స్కూల్‌లో ఆరో తరగతి ప్రవేశాల కోసం ఆదివారం నిర్వహించిన పరీక్ష ప్రశాంతంగా ముగిసినట్లు పాఠశాల ప్రిన్సిపాల్ వంశీ మోహన్ తెలిపారు. ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు పరీక్ష నిర్వహించామన్నారు. మొత్తం 144 మంది విద్యార్థులకు దరఖాస్తులు చేసుకోగా 15 మంది గైర్హాజరైనట్లు తెలిపారు.

టెంకాయల విక్రయానికి రేపు వేలం పాట

గూడూరు: పట్టణంలోని తిమ్మగురుడుస్వామి జాతరలో టెంకాయల విక్రయానికి ఈ నెల 23వ తేదీ బహిరంగ వేలం నిర్వహిస్తున్నట్లు ఆలయ ఈఓ గుర్రెడ్డి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆలయ ఆవరణలో నిర్వహించే వేలం పాటలో పాల్గొనదలచిన వారు రూ.లక్ష డిపాజిట్ చెల్లించాలని పేర్కొన్నారు. అలాగే తిమ్మగురుడుస్వామి ఆలయానికి చెందిన 30 ఎకరాలను కౌలు కోసం ఈ నెల 24న బహిరంగ వేలం నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

మహానందిలో సండే సందడి

మహానంది: సెలవురోజు కావడంతో ఆదివారం మహానంది ఆలయంలో భక్తుల సందడి నెలకొంది. స్థానిక రుద్రగుండం, బ్రహ్మ, విష్ణుగుండం కోనేరుల్లో పుణ్యస్నానాలు ఆచరించి శ్రీ కామేశ్వరీదేవి, శ్రీ మహానందీశ్వర, వినాయక నందీశ్వర, కోదండరామాలయాల్లో పూజలు చేశారు. ఉదయం నుంచి రాత్రి వరకు నిర్విరామంగా దర్శనం కొనసాగింది.

వ్యక్తి ఆత్మహత్య

కల్లూరు: ఉలిందకొండ పోలీస్‌స్టేషన్ పరిధిలోని దూపాడు గ్రామానికి చెందిన సోమయ్య (45) ఆదివారం ఆత్మహత్య చేసుకున్నట్లు ఉలిందకొండ ఎస్ఐ నరేష్ తెలిపారు. ఆర్థిక ఇబ్బందులతో ఆత్మహత్య చేసుకున్నట్లు ప్రాథమిక విచారణలో తెలిసిందన్నారు. భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు వెల్లడించారు.

వైద్య శిబిరం



వైద్య శిబిరాన్ని ప్రారంభిస్తున్న నిర్వాహకులు

కల్లూరు: ప్రజా సేవ చేయాలనే ఉద్దేశంతో ఉచిత వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నామని ఎస్ఎంబీ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ షేక్ మహబూబ్ బాషా అన్నారు. ఆదివారం కల్లూరు అర్బన్ శరీన్‌నగర్‌లో అమీలియా ఆస్పత్రి సహకారంతో వైద్య శిబిరం నిర్వహించారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన వారికి వైద్య పరీక్షలు చేసి మందులు అందజేశారు. అమీలియా ఆస్పత్రి ఎండీ డాక్టర్ లక్ష్మీప్రసాద్, ఏపీఎస్పీ బెటాలియన్ మైనార్టీ డీఎస్పీ షేక్ మహబూబ్ బాషా, ముస్లిం మైనార్టీ రైట్స్ ప్రొటెక్షన్ ఫోరం రాష్ట్ర నాయకుడు సోయ బుద్దిన్ ఖాద్రి పాల్గొన్నారు.

జగనన్నతోనే సంక్షేమ వెలుగులు

- కుడా చైర్మన్ హర్ష, వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి సతీష్



జగన్ పాలనపై సంతోషం వ్యక్తం చేస్తున్న వృద్ధుడు



ప్యాలకుర్తిలో ఎన్నికల ప్రచారం చేస్తున్న ఎమ్మెల్యే అభ్యర్థి సతీష్, కుడా చైర్మన్ కోట్ల హర్షవర్ధన్‌రెడ్డి

కోడుమూరు రూరల్: వైఎస్సార్‌సీపీ పాలనలో పేదల జీవన ప్రమాణాలు మెరుగుపడ్డాయని.. వివిధ పథకాల ద్వారా ఆర్థికాభివృద్ధి సాధించారని కుడా చైర్మన్ హర్షవర్ధన్‌రెడ్డి, వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఆదిమూలపు సతీష్ అన్నారు. ఆదివారం కోడుమూరు మండలం ప్యాలకుర్తి గ్రామంలో స్థానిక వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలతో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. వారికి గ్రామస్తులు అడుగడుగునా బ్రహ్మరథం పట్టారు. సంక్షేమ పథకాలతో తమ జీవితాలు బాగుపడ్డాయని.. సొంతింటి కల సాకారమైందని సంతోషం వ్యక్తం చేశారు. మంచి చేసిన నాయకుడిని గెలిపించుకోవాల్సిన బాధ్యత తమపై ఉందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా కోట్ల హర్ష, సతీష్ మాట్లాడుతూ.. సచివాలయ, వలంటీర్ వ్యవస్థ ద్వారా ఇంటి ముంగిటకే సేవలు అందించిన ఘనత సీఎం జగన్‌కే దక్కుతుందన్నారు. ప్రస్తుతం అమలవుతున్న సంక్షేమ పథకాలు కొనసాగాలంటే మరోసారి జగనన్నను ముఖ్యమంత్రిగా గెలిపించుకోవాలన్నారు. అబద్ధపు హామీలతో ప్రజలను మోసం చేయాలని చూస్తున్న చంద్రబాబుకు ప్రజలంతా మరోసారి బుద్ధి చెప్పాలని కోరారు. వైఎస్సార్‌సీపీ తరఫున కర్నూలు ఎంపీ అభ్యర్థి బీవై.రామయ్య, కోడుమూరు ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్న ఆదిమూలపు సతీష్‌ను భారీ మెజార్టీతో గెలిపించుకుని జగనన్నకు కానుకగా ఇద్దామని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యుడు రఘునాథ్‌రెడ్డి, సింగిల్‌విండో అధ్యక్షుడు కృష్ణారెడ్డి, సర్పంచ్ శ్రీనివాసరెడ్డి, ఎంపీటీసీ సభ్యులు మౌలాలి, సాంతప్ప, వైఎస్సార్‌సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి విజయ్‌యాదవ్, పార్టీ మండల కన్వీనర్ రమేష్‌నాయుడు, మాజీ సర్పంచ్‌లు ఉసేనాళం, రంగన్న, కో–ఆప్షన్ మెంబర్ బందె నవాజ్, నాయకులు ముల్లా సలీం, రామక్రిష్ణారెడ్డి, నాగభూషణం రెడ్డి, సులేమాన్, జుట్ల వెంకటేశ్వర్లు, శ్రీను, రమణ, రామిరెడ్డి, సోమశేఖర్ పాల్గొన్నారు.

సంక్షేమాభివృద్ధే అజెండా

సి.బెళగల్: వైఎస్సార్‌సీపీ ప్రజా సంక్షేమం, అభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తుందని కోడుమూరు వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఆదిమూలపు సతీష్, కుడా చైర్మన్ కోట్ల హర్షవర్ధన్‌రెడ్డి అన్నారు. ఆదివారం సి.బెళగల్‌లోని ముడుమాల, పల్‌దొడ్డి, కొండాపురం గ్రామాల్లో మజీ ఎమ్మెల్యేలు కొత్తకోట ప్రకాష్‌రెడ్డి, మణిగాంధీతో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. వైఎస్సార్‌సీపీ ఐదేళ్లలో ఎన్నో సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనులు చేశామని.. మరోసారి ఆశీర్వదిస్తే మరిన్ని మంచి పనులు చేస్తామని తెలిపారు. ఫ్యాను గుర్తుకు ఓటు వేసి ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులు బీవై రామయ్య, సతీష్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు.

ప్రజలకు అందుబాటులో ఉంటా

ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సారథ్యంలో ప్రజలకు సేవ చేయాలనే ఉద్దేశంతో రాజకీయాల్లోకి వచ్చానని, తనను ఎమ్మెల్యేగా గెలుపిస్తే నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవ చేస్తానని ఆదిమూలపు సతీష్ అన్నారు. జగనన్న పాలనలో గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి, సంక్షేమ పథకాలకు పెద్దపీట వేశారన్నారు. టీడీపీ నాయకుల కుట్రల వల్ల వృద్ధులు, దివ్యాంగులు పింఛన్లు తీసుకోవడానికి ఇబ్బందులు పడాల్సి వచ్చిందన్నారు. ఎంపీపీ బొంతల మునెప్ప, పార్టీ మండల కన్వీనర్ సోమశేఖర్‌రెడ్డి, మాజీ కన్వీనర్ నరసింహుడు, జేసీఎస్ మండల కన్వీనర్ సీబీ తులసిరెడ్డి, సింగల్ విండో చైర్మన్ గోపాల్‌రెడ్డి, సీబీ గోవిందరెడ్డి, సర్పంచ్‌లు శ్రీనివాసులు, ఇమ్మానియేల్, పాండురంగన్న, ఎంపీటీసీ సభ్యులు మణిమోహన్ రెడ్డి, జిల్లా వ్యవసాయ సలహా కమిటీ సభ్యుడు ప్రభాకర్‌రెడ్డి, జిల్లా మైనార్టీ కార్యదర్శి ఎస్ఎం బాషా, నాయకులు బాయికాటి మద్దిలేటి, వెంకటేష, గోపాల్, పులిరాజు, రామకృష్ణ, ముల్లాహరున్, చిన్నకొండయ్య, జగదీశ్వరరెడ్డి, నాగేశ్వరరెడ్డి, శంకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



సి.బెళగల్ మండలం ముడుమాలలో ప్రచారం చేస్తున్న ఎమ్మెల్యే అభ్యర్థి సతీష్

నేడు క్రిష్ణదొడ్డిలో ప్రభోత్సవం



విద్యుత్ దీపాల అలంకరణలో ఆలయం

సి.బెళగల్: మండల పరిధిలోని క్రిష్ణదొడ్డి గ్రామంలో కొండపై వెలసిన శ్రీకోన వేంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా సోమవారం ప్రభోత్సవం నిర్వహించనున్నారు. రాత్రి నుంచి ప్రత్యేక పూజలు జరగనున్నాయి. మంగళవారం తెల్లవారుజామున ప్రభను లాగేందుకు సిద్ధం చేశారు. అదేవిధంగా ఆదివారం అర్ధరాత్రి అనంతరం నిర్వహించే గరుడ వాహన సేవకు ఏర్పాట్లు పూర్తి చేశారు. కొండపై ఉన్న స్వామివారి ఆలయాన్ని రంగురంగుల విద్యుత్ దీపాలతో అలంకరించారు. అలాగే కొండపై నుంచి శ్రీవారి ఉత్సవ విగ్రహాన్ని కొండ దిగువకు చేర్చారు.



క్రిష్ణదొడ్డి గ్రామంలో సిద్ధం చేసిన స్వామివారి ప్రభ

టీడీపీకి ఓటమి తప్పదు

- ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డి



ప్రజలకు అభివాదం చేస్తున్న ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డి

కల్లూరు: ఎన్నికల్లో ఎన్ని జిమ్మిక్కులు చేసినా టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులకు ఓటమి తప్పదని వైఎస్సార్‌సీపీ నంద్యాల జిల్లా అధ్యక్షుడు, పాణ్యం ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డి అన్నారు. ఆదివారం కల్లూరు అర్బన్ 28వ వార్డు పరిధిలోని పందిపాడు, అశ్వర్థపురం, బొల్లవరం, రెమడూరు గ్రామాల్లో ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించి ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించారు. ఎమ్మెల్యేకు ఆయా గ్రామస్తులు అపూర్వకంగా స్వాగతం పలికారు. ఎమ్మెల్యే కాటసాని అవ్వాతాతలు, మహిళలు, ప్రజలను ఆప్యాయంగా పలకరిస్తూ ఐదేళ్లలో చేసిన మంచిని వివరించారు. ప్రజలు మండల, జిల్లా కేంద్రాలకు వెళ్లి ఇబ్బందులు పడకుండా గ్రామ/వార్డు సచివాలయాలను ఏర్పాటు చేసి అన్ని సేవలను స్థానికంగానే అందిస్తున్నామని తెలిపారు. సంక్షేమ సారథి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మరోసారి ముఖ్యమంత్రిగా చేసుకుందామన్నారు. గత టీడీపీ పాలనకు, ఈ ఐదేళ్ల వైఎస్సార్‌సీపీ పాలనకు తేడాను గమనించాలని కోరారు. అర్హత ప్రమాణికంగా పథకాలను అందిస్తూ నేరుగా లబ్ధిదారుల ఖాతాలో నగదు జమ చేసి ఎలాంటి అవినీతి లేకుండా చేశామన్నారు. గత టీడీపీ పాలనలో పథకాలు అందాలంటే జన్మభూమి కమిటీ సిఫార్సులతో పాటు నాయకుల అండదండలు ఉండాల్సిన పరిస్థితి ఉండేదన్నారు. ప్రస్తుతం అందిస్తున్న నవరత్నాల పథకాలు కొనసాగాలంటే ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని కోరారు. కల్లూరు సింగిల్ విండో చైర్మన్ శివశంకర్‌రెడ్డి, కార్పొరేటర్ నారాయణరెడ్డి, నాయకులు సత్యంరెడ్డి, భీమేష్ రెడ్డి, సుబ్రహ్మణ్యం శెట్టి, చాంద్ బాషా, మస్తాన్‌నాయుడు, రెమడూరు నారాయణరెడ్డి పాల్గొన్నారు.

హనుమాన్ జయంతి వేడుకలు

- నేడు కోదండరాముని కల్యాణోత్సవం
- రేపు హనుమాన్ జయంతి సందర్భంగా మహా రథోత్సవం



సి.బెళగల్: తెలుగు వీధిలోని పడమటి ఆంజనేయస్వామి



హనుమాన్ జయంతికి సిద్ధమవుతున్న మహారథం

సి.బెళగల్: మండల కేంద్రంలో హనుమాన్ జయంతిని ఘనంగా నిర్వహించనున్నట్లు గ్రామ పెద్దలు, నిర్వాహకులు తెలిపారు. గ్రామంలోని తెలుగువీధిలో కొలువైన పడమటి ఆంజనేయ స్వామికి ఆదివారం వివిధ రకాల పూజలు, అభిషేకాలు, సాయంత్రం గణపతి పూజ, పుణ్యహవాచనం, కలశస్థాపన, వాస్తు, నగవగ్రహ పూజలు, సర్వతోభద్ర దేవతల ఆహ్వానం, మంగళహారతి తదితర పూజా కార్యక్రమాలను నిర్వహించారు. సోమవారం చైత్ర శుద్ధ చతుర్దశిన అగ్ని ప్రతిష్ఠాపన, దీక్షా, ప్రతిష్ట హోమాలు, శిఖర, ప్రాణప్రతిష్ఠ అనంతరం ఉదయం 11 గంటలకు మిథున లగ్నంలో సీతారాముల వారి కల్యాణం నిర్వహించనున్నారు. మంగళవారం ఉదయం ఆంజనేయ స్వామికి పంచామృతాభిషేకం, ఉదయం 10 గంటలకు రథాంగ హోమం, సాయంత్రం ఆంజనేయస్వామి మహా రథోత్సవం, పూర్ణ హారతి, కుస్మాండబలి నిర్వహించేందుకు ఏర్పాట్లు చేసినట్లు నిర్వాహకులు తెలిపారు..

వైఎస్సార్‌సీపీలో చేరిక



సంజీవయ్య నగర్ యువకులను పార్టీలోకి ఆహ్వానిస్తున్న కోట్ల హర్షవర్ధన్‌రెడ్డి, ఆదిమూలపు సతీష్

గూడూరు: పట్టణంలోని దామోదరం సంజీవయ్య నగర్‌కు చెందిన యువకులు ఆదివారం కర్నూలులో వైఎస్సార్‌సీపీ కోడుమూరు ఎమ్మెల్యే అభ్యర్థి ఆదిమూలపు సతీష్, కుడా చైర్మన్ కోట్ల హర్షవర్ధన్ రెడ్డి సమక్షంలో ఆ పార్టీలో చేరారు. కౌన్సిలర్ కలాం, కో ఆప్షన్ సభ్యుడు షబీర్, షాషా వలి, రషీద్ ఆధ్వర్యంలో యువకులు ఉపేంద్ర, విష్ణు, సందీప్, జిప్సన్, చిన్న, దుర్గ, కార్తీక్, రానా, అజయ్, సాయి, నాగరాజు తదితరులకు సతీష్, కోట్ల హర్ష పార్టీ కండువా వేసి ఆహ్వానించారు.

24న బండలాగుడు పోటీలు

మద్దికెర: మండల పరిధిలోని ఎం.అగ్రహారం గ్రామంలో పక్కీరప్ప స్వామి రథోత్సవం సందర్భంగా 24వ తేదీ ఉదయం 8 గంటలకు ఎద్దుల రాతిదూలం లాగుడు పోటీలు నిర్వహించనున్నట్లు సర్పంచ్ విజయుడు తెలిపారు. పోటీలలో విజేతలకు వరుసగా రూ.40 వేలు, రూ.30 వేలు, రూ.20 వేలు, రూ.15 వేలు, రూ.10 వేలు, రూ.5 వేలు నగదు బహుమతులు అందించనున్నట్లు చెప్పారు. ఆసక్తిగల వృషభాల యజమానులు 97010 90928, 90520 32913 నంబర్లను సంప్రదించి పేర్లు నమోదు చేయించుకోవాలని సూచించారు.

సీ క్యాంప్ సర్కిల్‌లో తాటిముంజలు విక్రయిస్తున్న రైతులు (ఇన్‌సెట్) తాటిముంజలు



ఆహా..భలే మజా!

- తాటి ముంజలు డజన్ రూ.100

కర్నూలు (న్యూటౌన్): సమ్మర్ వచ్చిందంటే చాలు తెల్లతెల్లటి తాటి ముంజలు ముత్యపు చిప్పల్లా మెరిసిపోతూ మనకు నోరూరిస్తాయి. కల్తీలేని, స్వచ్ఛమైన తాటి ముంజలు వేసవి తాపాన్ని తీర్చడంతో పాటు అధిక పోషకాలు ఉండడంతో కొనుగోలు చేసేందుకు జనం ఎంతో ఆసక్తి చూపుతున్నారు. ఉమ్మడి జిల్లాలోని డోన్, చిట్యాల, కొయిలకొండ, తాటిమాన్ కొత్తూరు, కప్పట్రాళ్ల, కంబాలపాడులో అత్యధికంగా తాటి చెట్లు ఉన్నాయి. రైతులు చెట్ల నుంచి వీటిని కోసి వ్యయ, ప్రయాసలతో ఆటోల్లో కర్నూలుకు తీసుకొచ్చి విక్రయిస్తున్నారు. తాటి ముంజలు డజన్ రూ.100కి, అరడజన్ రూ.50కి విక్రయిస్తున్నారు. వేసవిలో తాటిముంజలను పంచదారతో కలిపి తింటే ఆ రుచి అమోఘమని పెద్దలు చెబుతున్నారు. నగరంలోని సీ క్యాంప్ సర్కిల్ సమీపంలో, రైతు బజార్ బయట, వాల్‌మార్ట్ ఎదురుగా, ఆర్ఎస్ రోడ్డు సర్కిల్ సమీపంలో రైతులు ఉదయం నుంచి అమ్మకాలను ప్రారంభించగా మధ్యాహ్నానికే చల్లటి ఐస్‌క్రీమ్ లాగా తాటి ముంజలు అమ్ముడుపోతున్నాయి.